క్లుప్తంగా

గర్భిణులకు మెరుగైన సేవలు

కారంచేడు: స్థానిక పీహెచ్‌సీల్లో డెలివరీ అయ్యే వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కారంచేడు పీహెచ్‌సీ డాక్టర్ కె. జెస్సీ రాణి అన్నారు. సోమవారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, మందులను, సిరప్‌లను అందించారు. హిమోగ్లోబిన్ శాతంను ఎంత ఎక్కువగా ఉంచుకుంటే అంత మంచిదన్నారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీహెచ్‌ఎన్ సువర్ణజ్యోతి, హెచ్‌వీలు, వసంతవల్లి, ఎం. వీరమ్మ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంచాయతీల్లో అభివృద్ధి పనులు

చీరాల టౌన్: పంచాయతీల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశుధ్య నిర్మూలన కోసం ప్రత్యేక కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో నేతాజీ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. పంచాయతీలకు కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి రోజువారీగా పారిశుధ్య సమస్యలు లేకుండా చేయాలన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా వాటర్ ట్యాంకులు, ఆర్వో ప్లాంట్లు మరమ్మతులు చేయించి మంచినీరు ప్రజలకు అందించాలన్నారు. ఈవోఆర్డీ మురళీ బాపూజీ, పంచాయతీ కార్యదర్శులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అద్దంకి: పీఎం విశ్వకర్మ యోజన పథకానికి కామన్ సర్వీస్ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డీఎస్‌సీ ఇన్‌చార్జి ముద్దన వందనం అన్నారు. ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంప్రదాయ కుల చేతివృత్తుల వారికి నైపుణ్యం పెంపొందించుకునేందుకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ప్రధాని సెంటరులో ఉచితంగ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు శ్రీనివాసాచారి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మొదట లక్ష, రెండో విడత రెండు లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా ప్రభుత్వం ఇప్పిస్తుందన్నారు. పొన్నపల్లి బ్రహ్మానందం, తువ్వ పాటి జనార్దన చారి, చోడ వెంకట సుబ్బారావు, పురోహితుడు సాయి పాల్గొన్నారు.

సమరభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చీరాల అర్బన్: అధిక ధరలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమరభేరిని విజయవంతం చేయాలని కోరుతూ చీరాల సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం సమరభేరి వాల్‌పోస్టర్‌ను సోమవారం సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి ఎన్.బాబూరావు మాట్లాడుతూ పెద్ద ఎత్తున పెరుగుతున్నాయన్నారు. ఎం.వసంత రావు, పి.కొండయ్య, ఎల్.జయరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి స్పందన

చీరాల టౌన్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు స్పందన చక్కటి వేదిక అని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర రావు అన్నారు. స్పందన కార్యక్రమాన్ని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు.

వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శికి అభినందనలు



అభినందనలు తెలుపుతున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ బాబుల్లా ఎంపిక కావడం అభినందనీయమని పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బాపట్ల జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన బాబుల్లాకు శాలువా కప్పి బోకేను అందజేయడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. బాబుల్లా.. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మోపిదేవి వెంకట రమణ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొట్టు సత్యనారాయణ, నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌లకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్రాన్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోండి

చినగంజాం: తహసీల్దార్ కార్యాలయంలో స.హ చట్టం ద్వారా సమాచారం అడిగితే ఫైల్స్ కన్పించలేదని సమాధానం చెప్పిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. చినగంజాం అంబేడ్కర్ నగర్‌కు చెందిన కట్టా శ్రీనివాసరావు జూలై 24వ తేదీన దరఖాస్తు చేసుకున్నాడు. అయితే కార్యాలయంలో లభ్యం కాలేదని తెలియజేశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్, డీటీ, సీనియర్ అసిస్టెంట్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కార్యాలయంలో విలువైన సమాచారం మాయమైపోతోందని, వారిపై కేసులు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

సచివాలయ వ్యవస్థతో నూతన అధ్యాయం



జేసీఎస్ బీమా నమోదు కార్యక్రమ సభలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం

చీరాల: దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి చారిత్రాత్మక అధ్యాయానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆద్యుడిగా నిలిచారని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నియోజకవర్గ పరిధిలోని చీరాల రూరల్ మండల, చీరాల మున్సిపాలిటీ, వేటపాలెం మండలాల్లోని జేసీఎస్ కన్వీనర్లు బీమా సౌకర్యాన్ని కల్పించడంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, చీరాల నియోజకవర్గ పరిశీలకులు, మాజీమంత్రి మురుగుడు హనుమంతరావులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమ, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతినిస్తూనే సచివాలయాల ద్వారా సత్వర సేవలను అందించడం వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనతండ్రి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సహకారంతో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్లు రమణారెడ్డి, పి.శ్రీనివాసరావు, నాయకులు దాసరి రామకృష్ణ, బి.సాంబశివరావు, జి.మాధవరావు, పి.శ్రీనివాసరావు, రమణ, కె.బాబ్జి, మున్సిపల్ కౌన్సిలర్లున్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

చీరాల: మండలంలోని తోటవారిపాలెం దండేకాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం, విశ్వహిందూ పరిషత్, శ్రీ వాణీ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రామాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పూజలు చేశారు. బి.జ్వాల, బి.శివపార్వతి, ఎస్.కోటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, వెంకట సుబ్బారావు ఉన్నారు.

వైఎస్సార్ సీపీది సంక్షేమ రాజ్యం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న చైతన్య

అద్దంకి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ రాజ్యాన్ని స్థాపించిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వెంకటాపురంలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, వలంటీర్ల సేవలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకున్నారు. అర్హులకు బాగానే అందుతున్నాయనే సమాచారం తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మేలు చేయాలనే తలంపుతో ఉందన్నారు. దాని కోసమే వివిధ రకాల పథకాలను రూప కల్పన చేసి కుల, మత, వర్గ, పార్టీ రహితంగా పథకాలను నేరుగా ఆయా వ్యక్తుల ఖాతాలకే జమ చేస్తోందని చెప్పారు. ఇలాంటి పద్ధతిని ఇదివరకు ఎవరూ ప్రవేశపెట్టలేదన్నారు. పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన



పర్చూరు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అవినీతి రహిత పాలన అందిస్తోందని పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మ్యానిఫెస్టోని పవిత్రంగా భావించిన జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చారని కొనియాడారు. పర్చూరు పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జేసీఎస్ ఉచిత బీమా నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షం తన మానిఫెస్టోని తుంగలో తొక్కిందని, ఆన్‌లైన్‌ని మానిఫెస్టోని కూడా మాయం చేసిన ఘనత చంద్రబాబుదని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని పక్కన పడేసి డబ్బులన్నీ సంక్షేమానికి ఇస్తున్నారని ప్రతిపక్షాలు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సంక్షేమానికి ఇచ్చే నగదుతో ప్రజలు అభివృద్ధి చెందరా అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు. వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తెచ్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదని ఆయన కొనియాడారు. టీడీపీ అనుకూల పత్రికలు ఏది రాసినా ప్రజలు నమ్ముతారు అనుకోవడం పిచ్చి భ్రమ అన్నారు. ప్రజలు మనకంటే తెలివిగల వారని గుర్తించాలన్నారు. నకిలీ ఓట్ల గురించి ఆయన ప్రస్తావిస్తూ నియోజకవర్గంలో ఇరవై సంవత్సరాల నుంచి చనిపోయిన వారి ఓట్లు అలానే ఉన్నాయన్నారు. విదేశాల్లో స్థిరపడి స్వదేశానికి తిరిగి రానివారు ఓట్లు కూడా ఓటర్ల జాబితాలో ఉన్నాయని తెలిపారు. వారు లేకుండా ఎన్నికల్లో వారి ఓట్లు ఎలా పోలవుతున్నాయని ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. నకిలీ ఓట్లను రుజువులతో నిరూపిస్తే ఎమౌతుందో ఒకసారి ఆలోచించాలని హితవు పలికారు. యదార్థంగా ఉన్న ఓట్లను తొలగించటానికి తాము పూర్తి వ్యతిరేకం అన్నారు. ఫారం 7 పెట్టినందుకు కొందరు వ్యక్తులు బీఎల్‌ఏలను బెదిరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. జేసీఎస్ కన్వీనర్‌లు, గృహ సారథులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, వలంటీర్‌లతో సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. జేసీఎస్ సిబ్బందికి ఉచిత బీమా కల్పించిన సీఎం జగన్ మోహనరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ పరిశీలకులు పాణ్యం హనుమారెడ్డి, నాయకులు ముప్పాళ్ళ రాఘవయ్య, తోకల కృష్ణమోహన్, పఠాన్ కాలేషావలి, జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, గాదె సురేష్, జంగా అనిల్, అకుల హేమంత్, నూతలపాటి బలరాం, కూరాకుల ఇస్మాక్, శాంతారావు, ఎర్రాకుల తిరుమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

30 నుంచి కాంప్లెక్స్ సమావేశాలు

బల్లికురవ: పాఠశాలల ఉపాధ్యాయులకు సబ్జెక్టుపై పట్టు సాధించేందుకు బుధ, గురువారాల్లో వైదన, కొణిదెన ఉన్నత పాఠశాలలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో- 2 కె. రమేష్‌బాబు సోమవారం తెలిపారు. కొప్పరపాడు, వైదన, బల్లికురవ, కొణిదెన కాంప్లెక్సుల్లో జరుగుతాయన్నారు.

పంట నమోదు అవసరం



ఇ- పంట నమోదు పరిశీలిస్తున్న ఎస్‌వీపీ కుమారి

బల్లికురవ: ప్రభుత్వం రైతులు పండించిన పంట ఉత్పత్తులు అమ్ముకునేందుకు, విపత్కర పరిస్థితుల్లో పరిహారం పొందేందుకు ఇ- పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి కోరారు. సోమవారం కొప్పరపాలెం, వేమవరం, ఉప్పుమాగులూరులో పంటల నమోదు పరిశీలించారు.

సమస్యలపై సమరభేరి

మార్టూరు: ప్రజల సమస్యలపై పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో రేపటి నుంచి సెప్టెంబర్ 4వతేదీ వరకు సమరభేరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా నాయకుడు సీహెచ్ మజుందార్ ప్రకటించారు. బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కందిమళ్ళ రామకోటేశ్వరరావు, వై. రాంబాబు, షేక్ గఫూర్, టీ నాగరాజు పాల్గొన్నారు.

డీఎల్‌పీవో బాధ్యతల స్వీకరణ



డీపీవో రాంబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఎల్‌పీవో హనుమంతరావు

చీరాల టౌన్: చీరాల డివిజినల్ పంచాయతీ అధికారిగా ధార హనుమంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అద్దంకి ఈవోఆర్డీగా పనిచేస్తూ ఎఫ్ఏసీ డీఎల్‌పీవోగా జిల్లా ఉన్నతాధికారులు నియమించడంతో విధుల్లో చేరారు. ఇన్‌చార్జి డీఎల్‌పీవోగా బాధ్యతలు చేపట్టిన హనుమంతరావు బాపట్లలో జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. పంచాయతీల సెక్రటరీలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు భాష ఖ్యాతిని చాటాలి

ఒంగోలు మెట్రో: కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలను పూలమాలతో అలంకరించారు. సంస్థ అధ్యక్షుడు డా.నూనె అంకమ్మరావు సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, శ్రీకృష్ణదేవరాయసాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాదుబాబు, మిడసల మల్లికార్జునరావు, యూవీ రత్నం, పిన్ని వెంకటేశ్వర్లు, బీరం అరుణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

భక్తిశ్రద్ధలతో అద్దంకమ్మ నగరోత్సవం



అద్దంకమ్మ తల్లికి నగరోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

చీరాల టౌన్: మండలంలోని పాత చీరాలలో కొలువై ఉన్న 11 శతాబ్దం నాటి శ్రీ అద్దంకమ్మ తల్లి నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండటంతో పాటు పాడి పంటలతో అంతా ఆనందంగా జీవించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటుగా తప్పెట్లు, డీజే పాటలతో నగరోత్సవాన్ని చేశారు. దేవు రెడ్డమ్మ, దేవు వెంకటేశ్వరరెడ్డి, చిన్నబాబు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజారెడ్డి, చంద్రా డ్డి, నారాయణ డ్డి, అద్దంకి రెడ్డి, పెద్దన్న తదితరులు ఉన్నారు.

ఐకమత్యంతో జీవించాలి



గ్రామ దర్శినిలో మాట్లాడతున్న సీఐ ప్రభాకర్

బల్లికురవ: గ్రామాల్లోని ప్రజలు ఐక్యతతో, ప్రశాంతంగా జీవించాలని సంతమాగులూరు సీఐ ప్రభాకర్ కోరారు. సోమవారం బల్లికురవ పంచాయతీలోని కొండాయపాలెం గ్రామంలో మాట్లాడారు. చిన్నవిషయాలకు కూడా ఘర్షణకు దిగటం పోలీస్‌స్టేషన్ కేసుల వల్ల ఎంతో విలువైన సమయం, డబ్బు వృథా అవుతుందని సీఐ వివరించారు. ఎస్సై వి. వేమన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనత ప్రమాదకరం



రక్తపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చినగంజాం: అనీమియా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు నిర్వహించారు. హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, షకీనా, విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ బేబి, హెల్త్ సూపర్ వైజర్ చిరంజీవి, పుల్లారాణిలు పర్యవేక్షణలో 70 మంది పిల్లలకు రక్తపరీక్షలు నిర్వహించి ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. రక్త పుష్టినిచ్చే ఆకు, కాయగూరలు బాగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ మురళి, ఆశ, కార్యకర్తలు రోహిణి, విజయ, సారమ్మ పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచన విధానం పెంచాలి



మాట్లాడుతున్న జేవీవీ నాయకులు

చీరాల అర్బన్: సమకాలీన దేశ పరిస్థితుల్లో ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెంచాల్సిన ఆవశ్యకత ఉందని, జన విజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఎన్‌జీఓ హోంలో జేవీవీ రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 9,10 తేదీల్లో చీరాలలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ సభల్లో చీరాల్లోని విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ప్రజలు జయప్రదం చేయాలన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె హరిహరరావు, జిల్లా సభ్యులు సుభాని, రవిబాబు పాల్గొన్నారు.

చిన్నారులను బడుల్లో చేర్పించాలి



మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కమిషన్ సభ్యులు పద్మావతి

మేదరమెట్ల: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బడిబయట ఉన్న పిల్లలను బడుల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. కొరిశపాడు మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని, ఇంటి వద్ద నుంచి టీహెచ్ఆర్ తీసుకుంటున్న పిల్లలందరికీ సంపూర్ణ పోషకాహారం అందించేందుకు అన్ని చర్యలు చేపట్టిందన్నారు. మేదరమెట్ల జెడ్పీ స్కూల్‌లో 60 మంది పిల్లలు డ్రాప్ అవుట్ కావడంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంఈవో -2 వీరాంజనేయులు, ఇన్‌చార్జి సీడీపీవో ఇందిర, హెచ్‌ఎం అంజయ్య, ఎంఎస్‌కే వైష్ణవి, నారాయణమ్మ, ఉన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న సంఘ జిల్లా అధ్యక్షుడు

అద్దంకి: ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ నూతన అద్దంకి మండల అధ్యక్షునిగా అనపర్తి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా మలాది నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అనపర్తి శేఖర్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌బాబు మాట్లాడుతూ సభ్యుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని చెప్పారు. జీవో నెంబరు 117 ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గిపోయాయన్నారు. బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షునిగా డి. వెంకటేశ్వర్లు, ఏ. శ్రీనివాసరావు, యం. సలోమి, కార్యదర్శులుగా పి. రాజశేఖర్, జి. రాజు, కె. మల్లికార్జున, జి. శ్రీనివాసరావు, జి. అంకయ్య, కె. రామయ్య, ఓ. శ్రీనివాస్, సీహెచ్ వెంకట్రావు, కె. ద్వారకాదేవి, ఆడిట్ కమిటీ సభ్యులుగా కె. సుబ్బారావు, పీవీ రాఘవయ్య, కె. పద్మావతిని ఎన్నుకున్నారు.

వలస వెళ్లిన పిల్లల వివరాలు తొలగించాలి



మాట్లాడుతున్న డీఈఓ రామారావు

మార్టూరు: బడి వయస్సు పిల్లలను పాఠశాల్లో చేర్పించేందుకు సీఆర్పీలు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పీవీడే రామారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పది మండలాలకు చెందిన 1,2 ఎంఈఓలు.. సీఆర్పీలతో మాట్లాడారు. వలస వెళ్ళిన విద్యార్థులను సీఆర్ యాప్ నుంచి డిలీట్ చేయాలని ఆదేశించారు. పర్చూరు డివిజన్ పరిధిలోని మండలాల ఎంఈఓలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

చీరాల రూరల్: గర్భస్థ శిశువుకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల ఆర్డీవో పి. సరోజిని, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు స్కాన్ సెంటర్లకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో సరోజిని మాట్లాడుతూ పట్టణంలోని వైద్యశాలలు, స్కాన్ సెంటర్లు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని సూచించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య శాలలు, స్కాన్ సెంటర్లు లింగ నిర్ధారణ చేయరాదని సూచించారు. ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ పి. సుభాషిణి, డాక్టర్ ఎ. విజయ్ కుమార్, ఐ. సుభాషిణి, వై. యాకోబు, మరియమ్మ, అరుణ, రాజా సువిసాల్మన్, డీఎస్‌పీ, ఎస్. ప్రసాదరావు పాల్గొన్నారు.

రేపటి నుంచి దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

ఇంకొల్లు (చినగంజాం): రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొత్తగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 ను పురస్కరించుకొని ఈ నెల 30,31 తేదీల్లో ఇంకొల్లు దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ కార్యక్రమం చేపడుతున్నట్లు దస్తావేజు లేఖర్ల రాష్ట్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తానికొండ ఎలియాజరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దస్తావేజు లేఖర్లు, డీటీపీ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లకు జరిగే నష్టం గురించి రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఇంకొల్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలోని కార్డు ప్రైమ్ 2.0కు నిరసనగా పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మనమంచి శ్రీనివాసరావు, బండ్ల వెంకట సుబ్బారావు, షేక్ అబ్దుల్లా, పోలూరి జగన్ మోహనరావు, వంకాయలపాటి శ్రీనివాసరావు, బాచిన శ్రీనివాసరావు, చల్లా పూర్ణ చంద్రశేఖర్, యనమండ్ర కృష్ణమోహన్, రావి మధుసూదనరావు, డీటీపీ ఆపరేటర్లు కుర్రా అనంత లక్ష్మి, మద్దినేని నిర్మల, మండవ రాఘవ, బజుగులు పార్వతి, స్టాంపు వెండర్లు బాచిన శ్రీనివాసరావు, అమరా రామ్మోహనరావు, రావూరి రంగారావు, పెన్‌డౌన్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన వారిలో ఉన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సచివాలయం 3 పరిధిలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.